

# శుద్ధి

బి. కనకలత

"అమ్మ గారూ, అమ్మగారూ! పంతులు గారికి ఎక్సి డెంటైంది. గవర్నమెం టాస్పిటల్‌లో ఉన్నారు."

జానకమ్మ గారు నిలువెల్లా వణికిపోయింది. కబురు చెప్పిన వా. డెవడు? ఏక్సిడెం టంటే ఎలాటిది? అని కూడా ఆలోచించకుండా ఓ నిమిషం పాటు దిగాలుపడి కూర్చుండి పోయింది.

"వెంకటాద్రీ" అని పెద్ద కేక పెట్టిం దావిడ; ఆ నిమిషం గడిచాక. సమాధానం రాలేదు.

అలవాటు ప్రకారం వాణ్ణి తిట్టుకుంటూ ఇల్లు తాళం పెట్టి హాస్పిటల్‌కి బయలుదేరిం దావిడ.

మిట్ట మధ్యాహ్నం. మండు టెండ. సెంటర్లో ఒక్క రిక్షా కూడా లేదు. "భగవంతుడా, నడిచే వెళ్లాలి గామోలు. మైలు దూరమైనా ఉందే" అని ఉసూరోమంటూ నడక సాగించింది.

ఈ వెంకటాద్రి గా డొకడు. పని లేనపుడు ఎదురుగా దిష్టి బొమ్మలా నుంచుని ఉంటాడు గాని, అవసరం వచ్చినపుడు మనిషే కనబడడు.

ఏదో కోపం వచ్చి తాను తిట్టిందే కనబడుతుంది కాని వాడి నిబ్బరం, నిర్లక్ష్యం మాత్రం కనబడవు.

ఏదో పని ఉండుం టుంది. వాడు సమయానికి కనబడక ఈయనే బయలుదే రుంటారు. ఇంకా కాలం నాటి పరుగులు మానరు. ఎంత చెప్తున్నా ఇప్పు డేం జరిగిందో, ఏం విరిగిందో, అసలీ వెంకటాద్రి రావడమే ఈ ఇంటికి వడదెబ్బలా, వాన దెబ్బలా వచ్చాడు. తెలివైన వాడే, చురుకైన వాడే, కానీ వేళకి కనబడ్డు. అదే వాడితో చిక్కు! ఇప్పు డెన్ననుకుంటే ఏం లాభం!

"అయ్యా చదువు కుంటానండీ; మీరు ఏ పని చెబితే ఆ పని చేసి ఇక్కడే ప డుంటానండీ!" అని అడిగిన నాడే వాణ్ణి 'ఛీ! పో!' అనేసి ఉంటే తీరిపోను.

ఈయన గారు ఏ సలహా సంప్రదింపులు లేకుండానే వాణ్ణి చేర దీసేశారు .

"అన్నం తిన్నావా?"

"లే దండీ"

"జానకీ వీడి అన్నం పెట్టు"

అంతే, ఆ తరవాత నించీ వాడే అడిగేదో తనే పెట్టిందో - ఆయన చెప్పిన పాఠాలతో తను పెట్టిన తిండితో ఇక్కడ దత్తపుత్రుడిలా స్థిరపడిపోయాడు.

"నీ పే రేమిటి?"

"వెంకటాద్రి అంటా రండి."

అంతే. ఇం కేమీ అడగ లేదు. మీ నా న్నెవరు? మీ రే కులస్థులు? తెలీదా? పోనీ, మీ నాన్న ఏం పని చేసే వాడు? - ఇలా ఏం అడిగితే ఏం జ వాబొచ్చి పడుతుందో అని భయపడినట్టుగా ఆయన ఊరుకుని నిమిషాల మీద వాణ్ణి ఈ ఇంట్లో ఓ మనిషిగా లాక్కున్నారు.

నా నమ్మకాలు నావి. నా ఛాదస్తాలు నావి. నా ఆచారాలు నావి. పాపం, ఏది ముట్టు కోవాలో ఏది ముట్టు కోకూడదో తెలియదు.

నియమ నిబంధనలూ, కట్టుబాట్లూ తెలియడానికి ఏ అమ్మయినా పెంచిన బిడ్డ అయితే కదా!

"గట్టిగా ప దేళ్లు ఉంటాయో ఉండవో, కాని ఏ

వని చెప్తే ఆ వని నమ్మకంగా నమర్థంగా చేస్తున్నాడే. నీకూ నాకూ ఓపికలు ఛస్తున్న ఈ రోజుల్లో అలాంటి వా డొకడు అనరాకి ఉండడం అదే గొప్ప వరం అనుకుని వాడు చెయ్యి జారి పోకుండా చూసుకోడం మంచిది. ఏదో నా దగ్గిర నాలు గక్షరం ముక్కలు నేర్చుకుని వాడి కాళ్ల మీద వాడు నిలబడితే అదే వది వేలు" అని నిర్ణయించేశా రాయన.

వని చేస్తాడు. చెయ్యక పోడమేమీ; కాని, వాడికి మన పద్ధతు లేం తెలుస్తాయి?

ఆ రోజు ఇంకా గుర్తే! ఈయన గారు పెన్షన్ కోసం వెళ్లారు. వేంకటాద్రి బట్టలన్నీ ఉతికి ఆ రేశాడు. ఇంక కా సేపట్లో ఆరిపోతా యనగా వర్షం వట్టుకుంది. బట్టలు తడిసి పోతున్నాయని వెళ్లి ఆయన బట్టలతో పాటుగా మరొక వేపుగా ఉన్న తన మడి చీర కూడా తీశాడు.

అంతే!

ఇంట్లో కూడా గాలి వాన మొద లయింది.

ఆ రోజు శనివారమని, అన్నీ కడుక్కుని, శుభ్రం చేసుకుని వంట చెయ్యడం అల వాటని; వాడు వచ్చి తనని చూడడమే కాక తన బట్టలు కూడా ముట్టుకున్నాడని;

ఆ రోజుకి తనకి ఉపవానమే గతి అని

వాడు హడలి పోతాడని -

తెలిసినా అన్నీ అనడం అయిపోయింది.

వాడు ఆనాటి నుండీ ఎక్కడో మూల పెరటి వరండా దగ్గర, అన్నం పెట్టే టప్పుడు, అదీ, కొన్ని రోజులే కనిపించే వాడు. ఒక్కొక్క సా రయితే అన్నం పెట్టి తినమని కే కేస్తే గాని వచ్చే వాడే కాదు. తిన్న చోట కడిగి; "వనుపు నీళ్లు జల్లుకో"మని దీనంగా అడిగే వాడు.

ఇ వేవీ కూడా ఆయన గారి దృష్టికి మాత్రం వెళ్లేవి కావు.

ఈ వెధవ; మందు తేవడానికి కనబడినా బా గున్ను. ఎండ మండిపోతోంది. ఆస్పత్రిలో కొన్నాళ్లు ఉండి పోవాలో ఏమో! మళ్లీ ఇంటికి వచ్చి ఏమిటి వట్టు కెళ్లాలో, అనలు ఎలాటి దెబ్బలు తగిలాయో! ఏమైనా పెట్టవచ్చో, పెట్ట కూడదో? ఇంకా చాలా దూరం ఉంది అనుకుంటూ నడుస్తోంది జానకమ్మ గారు.

మొన్నా అలాగే—

తను పెరట్లో ఉంది. వాడు వీధిలో ఉన్నాడు. పిల్లి వెళ్లి శుభ్రంగా పెరుగు తాగి, పాలు కాస్తా తిరగతోసి వెళ్లిపోయింది."ఏమిరా; చూడ లేదా?" అంటే "మీరే నేమో అనుకున్నా నండీ" అన్నాడు.

ఆయన వచ్చాక ఇ దంతా చెబితే "అవునూ, వాడి కేం తెలుస్తుంది? చూస్తే - చూశావు అందువల్ల అన్నం తిన నంటావు! వా డేం చేస్తాడు?" అని అడిగారే తప్ప వాణ్ణి పల్లెత్తు మాట అనలేదు.

ఇంక వాదించడం వృథా అని ఊరుకుంది. కానీ ఆయన ఆలోచనలు వేరు. ఆయన అన్నీ చేతలలోనే చూపిస్తారు. "వాడిని ఉత్తమ పౌరుడిగా తీర్చి దిద్దాలని ఏ ముహూర్తంలో అనుకున్నారో, వాడి శ్రమకు తగ్గ ఫలమో, ఈయన చేతి చలవో, వాడు ఒక నిండు మనిషైన మాట నిజం."

ఇంట్లో చదివిన చదువుతోనే చక్కగా పదవ తరగతి మంచి మార్కులతో పా సయ్యాడు.

అక్కణ్ణించీ ఈయన మీద అస లేమీ ఆధారపడకుండా ఆ అరుగు మీద ఒకటి నుండి పదవ తరగతి వరకు చదివే పిల్లలకి స్వంతంగా ప్రైవేట్లు చెప్పడం, ఆ పిల్లల తాలూకా వాళ్లు చెప్పే చిన్న చిన్న వనులు చేయడం ఇలా మొద లెట్టాడు.

అనాధ బాలు డన్న సంగతే మర్చిపోయింది లోకం. లోకం దాకా ఎందుకు, వాడే మర్చి పోయాడు. పదవ తరగతి అప్లికేషనులో తండ్రి పేరు అన్న చోట "కె.శివరామయ్య" అని రా సేశాడు. "అమ్మ గారూ, కూతు ర్లిద్దరికీ పెళ్లిళ్లు చేసి వంపినందుకు మీకు నమయానికి దేముడు వంపినట్టు కొడు కొచ్చాడు" అన్నారు జనం అంత ను. వీడు చేసిన చిల్లర మల్లర - పనులకు వాళ్లు వదీ వదిహేనూ ఇవ్వడం; అ దంతా వాడు ఈయన చేతిలో పెట్టడం; వాటి పేర్న బాం కికౌంటూ అదీ; ఆర్భాటంగా జరగడం మొదలైంది.

ఈ సంపాదనతో కాలేజీ వరీక్షకు కూడా ఫీజులు కట్టుకున్నాడు.

ఏది ఏమైతేనే; వాడు పై కొచ్చేస్తున్నాడు. అది దైవ లీల కావచ్చు కాని వాడు మా వంచన పడి ఉన్నందుకు, ఆయన గారు ఆశ వద్దందుకు చిన్నా పెద్దా అవసరాలకు వనికి రాకుండా పోతున్నాడు. ఎప్పుడో ఓ నాడు వీడు తెగతెంపులు చేసుకుపోయినా చేసే దేముంది కనక!

* ** ** **

హాస్పిటల్లో కనబడ్డ దృశ్యం ఆవిడని ఎంతో భయభ్రాంతురాలిని చేసింది. శివరామయ్య గారు ఒక మంచం మీద, వెంకటాద్రి ఒక మంచం మీద ఉన్నారు. వక్కన ఎవరూ లేరు. "వీడు కూడా ఇక్కడే ఈయన వక్కనే వక్క వేయాలా? నిక్షేవంగా ఉన్నాడు! వీడి కేమి వచ్చిం దబ్బా" అనుకుంటూ ఉండగానే శివరామయ్య గారికి ముందు స్పృహ వచ్చింది. కాని మాటలు రావడం లేదు – కొద్దిగా ఏదో సంజ్ఞ చేసి చెప్పారు. కాని ఆవిడకి అర్థం కాలేదు.

వెంకటాద్రికి వొంటి మీద తెలివి లేదు. అసలు ఈ లోకంలోనే ఉన్నట్టు లేదు. వీడినీ ఇక్కడే వేయాలా? "అయినా ఏవిటి వాడి కొచ్చిన రోగం? వా డిక్కడా ఏక్సిడెం టయిందని ఎవరూ అన్లేదే?" అని అడిగింది భర్తని.

శివరామయ్య ఏదో చెప్పబోయేంతలోనే అతని కళ్లు మూసుకున్నాయి.


"వొచ్చారా, అమ్మా నయమే- మేష్టారు గారికి పెద్ద గండం తప్పింది. ఈ అబ్బాయే లేకపోతే ఈ రోజు వారి ప్రాణానికే ముప్పు వచ్చేది. ఏక్సిడెంటు కాగానే హాస్పిటల్లో చేర్చడమే కాదు, మేష్టారికి నెత్తురు ఇవ్వాలని మేం ఆలోచించుకుంటూ ఉండగానే తన నెత్తురు వరీక్ష



## పట్టుదలతో ప్రధానమంత్రి

విన్స్టన్ చర్చిల్‌ను చిన్నతనంలో చాలా సమర్థుడిగా నలుగురిలో పరిగణించేవారు. హారీలో చదువుకొనేప్పుడు అతడు క్లాసులో అందరికన్నా వెనుకబడేవాడు. అలాగే శాండ్ హర్స్ట్ మిలిట్రీ కాలేజీలో ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణుడు కాలేకపోయాడు. మళ్లీ పరీక్ష వ్రాసినా మార్కులు తక్కువగానే వచ్చాయి. మళ్లీ మూడోసారి వ్రాసి ఇంకా తక్కువ మార్కులు తెచ్చుకున్నాడు. జీవితంలో ఇన్ని అపజయాలు పొందిన అతనికి పట్టుదల పెరిగింది. ఆ పట్టుదలతోనే బ్రిటన్ ప్రధానమంత్రి కాగలిగాడు.

సేకరణ: భోగి [హైదరాబాద్]



## బ్లాక్ బర్డ్ వార్

మార్చి 1974లో అమెరికాలోని మేరీలాండ్‌లో గ్రేస్‌హామ్ ప్రాంతంలో లక్షలాది సంఖ్యలో బ్లాక్ బర్డ్స్ అనే పక్షులు దాడి చేశాయి. వాటిని తరమటానికి ఫైర్ క్రాకర్స్ నుంచి ఎలక్ట్రానిక్ సౌండ్ డివైజెస్ వరకు అక్కడి ప్రజలు ఉపయోగించవలసి వచ్చింది. ఆ ప్రాంతం మీద బ్లాక్ బర్డ్స్ చేసిన ఈ దాడి మొదటిది కాదు.

ప్రవాస ప్రయాణంలో దారితప్పి 1800 సంవత్సరం మధ్యలో కొన్ని లక్షల బ్లాక్ బర్డ్స్ మేరీలాండ్‌లో ప్రవేశించి, వాషింగ్టన్ కౌంటీ సమీపంలోని డాక్టర్ ఫ్రెడరిక్ డోర్సీ పొలంలో వాలాయి. వాటితో విసిగిపోయిన డోర్సీ ఆర్సనిక్ విషంలో తడిపిన గోధుమలు తన పొలంలో చల్లించాడు. ఆ గింజలు తిన్న బ్లాక్ బర్డ్స్, విష ప్రయోగాన్ని పసికట్టి, గొంతుకలు తడుపుకోవడానికి ఫ్రెడరిక్ డోర్సీ పొలం లోంచి ప్రవహిస్తున్న కాలువవైపు ఎగిరాయి. అలా వెళ్ళి టపటప రాలి కాలువలో పడసాగాయి. ఇలా పడ్డ ఆ పక్షుల మృత శరీరాలు నీటి ప్రవాహాన్ని ఆపి, కనీసం ఆ పొలంలోని పావు మైలు దూరాన్ని నీటిలో ముంచేందుకు కారణం అయ్యాయి. ఆ పక్షులు బ్రతికి ఉంటే జరిగే నష్టం కంటే ఎక్కువ నష్టం డాక్టర్ ఫ్రెడరిక్ డోర్సీ పొలానికి వాటిల్లింది!

సుంకర

చేయించుకున్నాడు. "సరిపడితే నా నెత్తురు తీసుకోండి" అంటూ, అదృష్టవశాత్తు గ్రూపు ఒకటే అయింది. ఈ అబ్బాయి ఒక సీసా నెత్తురు ఇచ్చాడు! తనకి ఏమైనా ఫరవా లేదని, ఎవరూ బాధపడరని హామీగా మాట్లాడేడు..."

జానకమ్మ గారు అంత చెపుతున్న డాక్టరు వైపు విభ్రమంతో చూసి మాట లాడటం మరిచినట్లు నిలబడి పోయింది.

"ఈ అబ్బాయి మీకు తెలుసా?"

"తెలు సండి! మా వారి దగ్గర చదువుకున్నాడు"

"అతనికి ఇంకో గంటకి గాని స్పృహ రాదు. మేష్టారితో పాటు అతనికి కూడా పళ్లు, పాలు పెట్టండి."

ఆ నాలుగు మాటలూ చెప్పి వెళ్లిపోయిన డాక్టరుని 'ఇంకా కొన్ని వివరాలు అడగలేక పోయానే' అని బాధపడింది జానకమ్మ గారు.

"వచ్చావా జానకీ" అనే పలకరింపుతో ఇటు తిరిగింది.

"ఈ రోజు మన వెంకటాద్రి అక్కడ లేకపోతే -" అని మాట పూర్తి చేయలేక కళ్లు మూసుకున్నారు.

ఆవిడకు ఏడుపు ఆగలేదు.

అవును, నిజమే! వాడే లేకపోతే? ఎవరు తీసుకు వస్తారు! ఏమని చెప్పి చేరుస్తారు? అందులో ఇలాటి వాటికి ముందుకు రావడానికి అందరికీ భయమే! నిజమే మరి - ఎక్కడ ఏ సమాధానం చెప్పవలసి వస్తుందోనని ఎవరూ చొరవ తీసుకోరు. పోనీ హాస్పిటల్‌లో చేర్పినా రక్తం ఇస్తారా ?



ఇ వన్నీ తల్చుకుంటే ఆవిడకు చెప్ప లేనంత భయం వేసింది. ఎవ రెవరో వస్తున్నారు. మాష్టారి మంచితనంతో పాటు వెంకటాద్రి విశ్వాసం కథ కూడా మారుమ్రోగి పోతోంది.

"వజ్రం ఎక్కడైనా వజ్రమే" అన్నారు.

"మట్టిలో పుట్టినా, మాణిక్యమే" అన్నారు.

"కులం ఏదైనా గుణం గొప్ప" దన్నారు.

"అతని గురుదక్షిణ ఈ విధంగా ఇచ్చుకున్నా" డన్నారు.

జానకమ్మ గారికి ఇ వేవీ వినబడటం లేదు.

వాడిని ఎన్ని మాట లన్నది? ఎన్ని ఆంక్షలు విధించింది? కులం లేని వాడివి అంది - గుణం లేని వాడివంది - వాడి నీడే తనకు కిట్ట దంది. పాపం! వాడు మాత్రం - వాడు ఎదుటికి వస్తే తను మైల పడిపోతుం దన్న భయంతోనే నిరంతరం మెసలుకున్నాడు.

జానకమ్మ గారు ఆ రెండు మంచాల మధ్యనే నిలబడి ఉంది. ఒక చెయ్యి భర్త నుదిటి మీద వేసింది. "ఏమండీ, మరేం ప్రమాదం లేదు క దండీ!" అంది.

శివరామయ్య గారు పక్క మంచం వైపు చూపించారు. మంత్రం వేసినట్టుగా జానకమ్మ గారు వెంకటాద్రి భుజం మీద తన చల్లని చెయ్యి వేసింది. వెంకటాద్రి చటుక్కున కళ్లు తెరిచాడు. "అమ్మా! సమయానికి వేరే దారి తోచక పంతులు గారి కోసం నా రక్తం తీసు కోమన్నాను; ఏ మనుకోకండీ" అని నమస్కారం పెట్టాడు.

"రెండు వారాల్లో పంతులు గారికి నయం అవుత ది. కాశీకి తీస్కెళ్లి శుద్ధి చేయించండమ్మా!" అన్నాడు కళ్లలో నీళ్లు పెట్టుకుంటూ.

జానకమ్మ తనే భూదేవి, శ్రీదేవి అయింది. "మీ పంతులు గారికి కాదురా, నాకు చేయించు కోవాలి శుద్ధి; ఇ న్నాళ్ళూ నా మనస్సులో ఇంత మురికి దాచుకున్నందుకు" అంది కళ్లు తుడుచుకుంటూ.

## గర్భనిరోధక వాక్సిన్

గర్భ నిరోధక సాధనాలైన కాపర్ టి వంటి వాటివల్ల, వివిధ రకాలైన మాత్రల వల్ల స్త్రీలలో అనేక ఇతర వ్యాధులు వస్తున్నాయి. ఎలాంటి ఇతర వ్యాధులూ రాని గర్భనిరోధక వాక్సిన్‌కు అమెరికాలో రూపకల్పన జరుగుతోంది.

పురుష బీజకణాలను నిర్వీర్యం చేసే శక్తిని స్త్రీలకు కలిగించేందుకు తయారుచేస్తున్న వాక్సిన్ మరో రెండేళ్లలో మనుషులను పరీక్షించేందుకు సిద్ధ మవుతుం దని వర్జీనియా యూనివర్సిటీ ప్రొఫెసర్ జాన్.సి. హెర్ చెప్పారు.

ఈ వాక్సిన్ వేయించుకున్న స్త్రీలలో యాంటీ బాడీలు వృద్ధి చెంది పురుష బీజకణం అండంతో కలవకుండా నిరోధిస్తాయి. పురుషులలో మాత్రమే కనిపించే ఎస్.పి-10 ప్రొటీన్‌ను మూలంగా తీసుకుని ఈ వాక్సిన్ రూపొందిస్తున్నారు. ఈ ఎస్.పి.-10 ప్రొటీన్ మమ్మొల్సు తరగతికి చెందిన అనేక పురుష జంతువుల్లో కనబడింది. ఇది స్త్రీ జంతువులలో ఉండదు. ఇప్పటికే వాక్సిన్‌ను కుందేళ్లు, కోతులపై పరీక్షించి చూడగా వాటిలో అండం ఫలదీకరణ చెందలేదు.

ఈ వాక్సిన్ పనిచేసే కాలపరిమితిని గురించి ఇంకా నిర్ధారణ కావాల్సి ఉంది. ఈ వాక్సిన్ స్త్రీలకు ఒక కొత్త వరం కాబోతోంది.

సేకరణ: శంకర




## నిద్రపోతే ఒట్టట?

మనం ఏ ప్రభుత్వ కార్యాలయానికి వెళ్ళినా మధ్యాహ్నం కార్యాలయం సిబ్బంది కునుకు తీస్తుంటారు ఇది సర్వ సాధారణం. అతిగా నిద్రపోయే వారిని కుంభకర్ణుడురా వీడు అని మనం అంటూ ఉంటాం. నిదురపోరా తమ్ముడా అనిపాడు తుంటే ఎవరికైనా నిద్ర వస్తుంది. కానీ 'ఆయింజ్ ఫ్రెడ్స్' అనే మహిళ ను మీరు నిద్ర పుచ్చలేరు. గత 36 సంవత్సరాలుగా ఆమె నిద్ర ఎరుగదు. 1952నుండి ఇప్పటి వరకు ఆమె నిద్ర పోలేదు. ఆమె మెదడులో నిద్రను కలిగించే భాగం పని చేయడం లేదన్న వాదనతో వైద్యులు సరిపెడుతున్నారు. జీవితమున సగ భాగము నిద్రకే సరిపోవును అన్న పాట ఆమెకు సరిపోదు.

డి.ఆర్కే. శ్రీనివాసరావు [అనకాపల్లి]

## చట్టాన్ని పరిహాసం చేసిన రైతు

రాజస్థాన్‌లో, ఒక పరిమితిని మించి ఎవ్వరు భూమి ఉంచుకొనకూడదని, చట్టం అమలులో ఉంది. ఒక ధనవంతుడి వద్ద, చట్టాన్ని మించి భూమి చాలా ఎక్కువగా ఉంది. చూస్తూ చూస్తూ దీన్ని వదులుకోవడం, ఆ భాగ్యవంతుడైన రైతుకు సుతరాము ఇష్టం లేదు. అందుచేత మిగులు భూమిని, ముక్కలు చేసి, 'సోనియ', 'బిను' అను ఇరువురికి స్టాంపు కాగితం మీద సంతకం చేసి పంచిపెట్టేశాడు. 'సోనియ' 'బిను' ఎవరని అడిగితే భార్యా భర్తలని సమాధానం చెప్పాడు 'బిను' భర్త- సోనియ భార్య అని, రిజిస్టర్ చేయించాడు. ప్రభుత్వం అతనిమాటలు విశ్వసించింది. అయితే, అసలు విషయమేమిటంటే, వీరు దంపతులు కానిమాట అటుంచి, వీరు ఇరువురు మనుష్యులు కారు. మనుష్యులు కాక, జంతువులా అని అడుగుతున్నారా? అవును నిజం. "బిను" ఆ ధనిక రైతు పొలందున్నే దున్న పోతు 'సోనియ' అన్నది, గేదె కూడాకాదు. అతని పెంపుడు కుక్క. చట్టాన్ని చక్కగా మోసం చేసిన ఈ రైతుపైన ప్రభుత్వం ఏవిధంగా చర్య తీసుకొన్నదీ తెలియదు.

డా|| పి.రాజగోపాలరావు, [కాకినాడ]